Estd. 1938
ఆంధ్రప్రభ
www.prabhanews.com
Journalism first!



# అయ్యప్ప దీక్షతో సేవాగుణం అలవడుతుంది

## మహాపడి పూజోత్సవంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** అయ్యప్ప స్వామి దీక్షతో భక్తుల్లో ఆధ్యాత్మిక జీవనశైలితో పాటు, సేవాగుణం అలవడుతుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కార్తీకమాసంలో లక్షలాది మంది భక్తులు అయ్యప్ప స్వామి మాలాధారణతో తమ జీవితాల్లో సానుకూల మార్పును స్వాగతిస్తున్నారన్నారు. గత 22 ఏళ్లుగా ఘనంగా అయ్యప్ప స్వాములతో మహాపడి పూజోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నారాయణగూడ కేశవ్ మెమోరియల్ కాలేజీ ప్రాంగణంలో ఆదివారం మహాపడిపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వామి వారి కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం స్వాములుకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, టీఆర్ఎస్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీజేపీ నాయకులు ఇంద్రసేనారెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, విజయశాంతి, నందీశ్వర్ గౌడ్, వివేక్ వెంకటస్వామి ఇతర నాయకులు పాల్గొన్నారు.

Date: 12/12/2022, Edition: Hyderabad , Page: 6
Source : https://epaper.prabhanews.com/

సాక్షి

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజలు



**పాల్గొన్న కిషన్‌రెడ్డి, విజయశాంతి, మర్రి శశిధర్‌రెడ్డి..**

**బంజారాహిల్స్:** శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజా మహోత్సవాలు వాడవాడలా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం కావడంతో అయ్యప్ప స్వాములు అటు ఆలయాల్లోనూ, ఇటు స్వగృహాల్లోనూ అయ్యప్ప పడి పూజలు వైభవంగా నిర్వహించుకున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని శ్రీరాంనగర్‌లో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు పి.విజయారెడ్డి పాల్గొని విశేష పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు భిక్ష ప్రారంభించారు. బంజారా హిల్స్ రోడ్ నెం. 12లోని ఎన్బీటీ నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మరో వైపు అయ్యప్ప ఆలయాలకు భక్తులు పోటెత్తారు. శ్రీనగర్ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన పడిపూజా మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో..**

**హిమాయత్‌నగర్:** కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కేశవ మెమోరియల్ కాలేజీలో అయ్యప్ప స్వామి మహాపడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. 20 ఏళ్ల నుంచ క్రమం తప్పకుండా ఏటా మహాపడిపూజను నిర్వహిస్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. మహాపడిపూజకు నగరం నలుమూలల నుంచి అయ్యప్ప మాలధారులు రావడం సంతోషంగా ఉందన్నారు. బీజేపీ నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి, విజయశాంతి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.



**శ్రీరాంనగర్‌లో ఘనంగా అయ్యప్ప పడి పూజ**



**ఎన్బీటీ నగర్ అయ్యప్ప ఆలయంలో..**

Date: 12/12/2022, Edition: Hyderabad (Hyderabad), Page: 9
Source : https://epaper.sakshi.com/

## పోలీస్ బలగంతో గెలుస్తావా కేసీఆర్?

మజ్లీస్ పార్టీతో అంటకాగుతున్న టీఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో పోలీస్ బలగాల అండతో గెలిపిస్తావా కేసీఆర్ అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో జరిగిన ఏ అవినీతిలో చూసినా కేసీఆర్ కుటుంబమే కనబడుతున్నదని ఆరోపించారు. షర్మిల యాత్రను అడుకొని ఆమె వాహనాన్ని తగలబెట్టడం చూస్తే రాష్ట్రంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా? అనే అనుమానం కలుగుతున్నదన్నారు. కేసీఆర్, ఒవైసీ లాంటి వెయ్యిమంది వచ్చినా ప్రధాని మోడీని ఏం చేయాలేరని అన్నారు.



మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

వార్త

## కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో

# ఘనంగా మహాపడి పూజ



పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్న జి.కిషన్‌రెడ్డి, విజయశాంతి

సైఫాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త: నారాయణ గూడ లోని కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కళ శాలలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆది వారం ఉదయం శ్రీస్వామి అయప్ప మహాపడిపూజ కార్యక్రమం కన్నుల పండగా ఘనంగా జరిగింది. శాస్త్రోక్తంగా జరిగిన ఈ మహాపడి పూజా కార్యక్ర మంలో వేలాది మంది అయ్యప్పలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అయ్యప్పలు, భక్తులు పెద్ద ఎత్తున భక్తి గీతాలను ఆలపించారు. భజనలు చేపట్టారు. అనంతరం అయ్యప్పలకు బిక్ష, భక్తులకు (ప్రసాదం) పంపిణీ, అన్నదానం జరిగింది. ఈ పూజలలో కిషన్‌రెడ్డితోపాటు ఆయన సతీమణి కావ్యారెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్, ఎమె ్మల్యే ముఠా గోపాల్, బిజెపి నేతలు విజయశాంతి, ఇంద్రసేనారెడ్డి, చింతల రామచం ద్రారెడ్డి, వివేక్ వెంకటస్వామి, గీతామూర్తి, రామచంద్రారావు, పొంగులేటి సుధా కర్‌రెడ్డి, రామన్‌గౌడ్, కార్పోరేటర్లు గడ్డం మహాలక్ష్మిరామన్‌గౌడ్, పద్మా వెంకట్‌రెడ్డి, అమృత, దేవర కరుణాకర్‌రెడ్డి పెద్దఎత్తున పాల్గొన్నారు. కాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్‌అయి బిజెపిలో చేరిన మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డికూడా పాల్గొన్నారు.

Date: 12/12/2022, Edition: Hyderabad(Hyderabad dist), Page: 1
Source : https://epaper.vaartha.com/